క్లుప్తంగా

పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్



ధర్పల్లి: మండల కేంద్రంలో ఇంటి పన్నుల వసూలు కోసం మంగళవారం ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పన్ను బకాయిలు ఉన్న ఇంటింటికీ తిరుగుతూ ఇంటి టాక్స్‌ను వసూలు చేశారు. ఈనెల చివరి వరకు గ్రామంలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఎంపీవో రాజేష్, జీపీ సెక్రటరీలు ఉన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



జక్రాన్‌పల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై తిరుపతి సూచించారు. మండలంలోని తొర్లికొండలో మంగళవారం ఆయన సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సన్మార్గంలో పయనించాలని అన్నారు. ఏఎస్సై సుశీల్‌కుమార్, పోలీసు సిబ్బంది జీవన్, రాములు తదితరులు ఉన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



ఖలీల్‌వాడి: పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు దేగాం యాదగౌడ్ పేర్కొన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ పార్లమెంట్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ అభివృద్ధి కోసం కార్యాచరణ ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 10న నూతన కమిటీలను ఎన్నుకుంటామన్నారు. నాయకులు కోట గోపాల్‌రెడ్డి, హనుమంతరావు, వీర బ్రహ్మానంద చారి, జ్యోతి నారాయణ, జనార్దన్ చారి, శ్రీనివాస్‌బాబు, సచిన్‌పాటిల్, విఠల్‌రావు, రాజు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి



ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న నిర్వహించనున్న 'గ్రామీణ భారత్ బంద్ – కార్మికుల సమ్మె'ను జయప్రదం చేయాలని తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో మంగళవారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బీడీ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రకాష్‌బాయి, ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర గాంధీకి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు సయ్యద్ ఉసేన్, గంగా శంకర్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్అర్బన్: నగరంలోని ఎంఈవో కార్యాలయంలో మంగళవారం టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఎంఈవో రామారావు, హెచ్‌ఎం వాసుదేవరావు సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగల్ల సురేష్ మాట్లాడుతూ.. ఈనెల 11, 12 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు అరవింద్, మల్లేశం, గోపి లింబయ్య పాల్గొన్నారు.

వర్తకుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: నగరంలోని గాంధీగంజ్‌లో రిటైల్ కూరగాయల వర్తకుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మార్కెటింగ్‌శాఖ ఆర్‌జేడీకి మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఓమయ్య మాట్లాడుతూ.. గాంధీగంజ్‌లో 23 ఏళ్లుగా లైసెన్సులు పొంది రిటైల్ పద్ధతిలో కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వారి లైసెన్సులు రెన్యూవల్ చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి జేడీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. లింగం, గంగాప్రసాద్, సాయిలు, సలీం ఉన్నారు.

బాల్క సుమన్‌ను అరెస్టు చేయాలి

- కాంగ్రెస్ నాయకుల డిమాండ్
- పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు

ధర్పల్లి/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి/సిరికొండ/డిచ్‌పల్లి/ఖలీల్‌వాడి : సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పలు మండలాల్లోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. డిచ్‌పల్లిలో బాల్క సుమన్ ఫోటోలకు చెప్పుల దండ వేసి చెప్పులతో కొడుతూ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. అలాగే సుద్దులం, కొరట్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బాల్క సుమన్ ఫోటోలకు చెప్పుల దండలు వేశారు. మండల కేంద్రంలో సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే సిరికొండలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. అనంతరం పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించినా ఆ పార్టీ లీడర్లకు బుద్ధి రాలేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. నాయకులు ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య, బాలయ్య, రాకేష్, నవీన్ గౌడ్, నాయకులు సుధాకర్, వెంకట్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కర్నం మోహన్, ఆశిష్, ఒడ్డె రాజు, లక్ష్మి, చిన్నారెడ్డి,గంగాధర్, ఆకుల రవీందర్, గంగాధర్, బాలయ్య, చిన్న గంగారాం, బాకారం రవి, ఎర్రన్న, మల్లేష్‌యాదవ్, కుందేళ్ల శ్రీనివాస్, ప్రసాద్, బాల్‌రాజ్‌నాయక్, పాలసాని శ్రీనివాస్, షాదుల్లా, న్యాస రాజేశ్వర్, నవీన్, సాయారెడ్డి, రాంచందర్‌గౌడ్, కుమ్మరి గంగారాం, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాము, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరంటి లింగం, నగర అధ్యక్షులు వినయ్ కుమార్, దేగం ప్రమోద్, సంతోష్, సుభాష్ జాదవ్, కేశ మహేష్, షోబాన్, అవీన్, నర్సింగ్ రావు, మోతే సాయన్న, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు



సిరికొండలో..



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



ధర్పల్లిలో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..

సత్సంగానికి సాటిలేదు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ఈ లోకంలో అన్నింటికంటే సత్సంగమే గొప్పదని, దీనికి మరేది సాటి లేదని పలువురు పీఠాధిపతులు తెలిపారు. భగవాన్ శ్రీకృష్ణుడు ప్రపంచానికి ఇచ్చిన గొప్పవరం భగవద్గీత అని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌ఎల్‌జీ గార్డెన్స్‌లో శ్రీ వశిష్ట సంచార శత సత్సంగ మహోత్సవ సంబురాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాధు సమ్మేళనం చతుర్ధ మహాసభలు, శ్రీమద్భగవద్గీత వేదాంత జ్ఞానయజ్ఞం కార్యక్రమం మంగళవారం రెండోరోజు కొనసాగాయి. తిరుపతి శ్రీనివాసమంగపురం శ్రీ వశిష్టాశమాధిపతులు స్వరూపానందగిరి స్వామి సాంఖ్యయోగంపై ప్రవచించారు. అధ్యక్షులు సచ్చిదానందగిరి స్వామి, విష్ణుసేవానందగిరి స్వామి (కరీంనగర్), రాజరత్నం గురుజీ (మెట్‌పల్లి) పంచకోశాలు, సద్విచార సిద్ధి సమాధియోగం తదితర అంశాలపై ప్రవచించారు. ప్రతి మానవుడి జీవితం సార్థకత కావాలంటే భగవద్గీతను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఆచార్య పరిశుద్ధనందగిరి స్వామి (హైదరాబాద్), భూమాత్మనంద మహరాజ్, కృష్ణానందస్వామి (కామారెడ్డి), విష్ణు సేవానందగిరి స్వామి, బ్రహ్మానందగిరి స్వామి, నిర్మలానందగిరి, శీలానందగిరి మాతాజీ, శ్రీహరి ప్రియానందగిరి మాతాజీతోపాటు, పలువురు స్వాములు, మాతాజీలు సమ్మేలనంలో పాల్గొని అనుగ్రహ వచనాలు తెలిపారు. వివిధ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భక్తులకు ప్రవచనాలు చేస్తున్న పీఠాధిపతులు

'కార్పొరేషన్'లో బదిలీలు

నిజామాబాద్‌నాగారం: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ అధికారులు బదిలీ చేశారు. బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు మంగళవారం రాత్రి వెలువడ్డాయి. నలుగురు అధికారులను బదిలీ చేశారు. మేనేజర్‌గా ఉన్న జనార్దన్ కరీంనగర్‌కు బదిలీ కాగా కరీంనగర్ నుంచి డి సునీల్‌కుమార్‌కు ఇక్కడికి రానున్నారు. టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లోని సూపరింటెండెంట్ ప్రకాశ్ రాల్‌కల్ మున్సిపాలిటీకి బదిలీ కాగా అక్కడి నుంచి వెంకటి మేనేజర్‌గా ఇక్కడి రానున్నారు. లలిత సూపరింటెండెంట్‌ను నిర్మల్‌కు బదిలీ కాగా అక్కడి నుంచి షాముల్లాఖాన్‌కు ఇక్కడికి రానున్నారు. ఎస్టాబిలేషన్ సూపరింటెండెంట్ రాకేశ్ కోరుట్ల మున్సిపాలిటీకి బదిలీ కాగా అక్కడి నుంచి శ్రీనివాస్ ఇక్కడికి బదిలీపై రానున్నారు.

టిప్పర్ల అతివేగాన్ని నియంత్రించాలి

మోపాల్: మండలంలో మొరం రవాణా చేస్తున్న టిప్పర్ల అతివేగాన్ని నియంత్రించాలని బీజేపీ మండలాధ్యక్షుడు రవి కోరారు. ఈమేరకు మండలకేంద్రంలోని డిప్యూటీ తహసీల్దార్ మునీరుద్దీన్, ఎస్సై గంగాధర్‌కు వారు మంగళవారం వినతిపత్రం అందజేశారు. బీజేపీ నాయకులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకుడు రవి

బడా రాంమందిర్ భూముల సర్వే



నిజామాబాద్ సిటీ: నగరంలోని బడా రాంమందిర్‌కు చెందిన భూములను మంగళవారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. ఆలయానికి సంబంధించిన భూములు జిల్లాలో వివిధ మండలాలో ఉండగా, అవి ఎవరి అధీనంలో ఉన్నాయో తెలియకుండా పోయాయి. ఈ నేపథ్యంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయానికి చెందిన భూములను గుర్తించే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈక్రమంలో మంగళవారం వారు బోధన్‌లోని దొత్య తర్పలో సర్వే నం 82లో అయిదు గుంటల భూమి ఉన్నట్లు గుర్తించారు. వీటి సరిహద్దులను దేవాదాయ శాఖ అధికారులకు తెలిపారు. సిబ్బంది జి వేణు, ఆర్ఐ వరుణ్, సర్వేయర్ అరుణ, ప్రశాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



నిజామాబాద్ సిటీ: బడా రాం మందిర్ వద్ద గల నల్ల హనుమాన్ ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి నెలా మొదటి మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్న సమర్పణ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వ్రతాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పూజలు నిర్వహించారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని శ్రీ శుభం కరోతి కల్యాణ గణపతి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఈసందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

అయోధ్య ప్రసాదం పంపిణీ



సుభాష్‌నగర్: నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల వినాయకుడి ఆలయం వద్ద మంగళవారం నగర ప్రజలకు అయోధ్య రాములవారి ప్రసాదాన్ని నగరానికి చెందిన వ్యాపారి మంచాల జ్ఞానేందర్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి నుంచి అయోధ్యకు వెళ్లలేని భక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

అథ్లెటిక్స్ ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని రాజారాం స్టేడియం అండర్ – 8, 14 బాలబాలికల పోటీలు నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. మొదటిరోజు రెండు విభాగాల్లో ఎంపికలు పూర్తి చేశామని, అండర్ – 10, 12 బాలబాలికల ఎంపిక పోటీలను బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రాజాగౌడ్ తెలిపారు. 25 మంది అథ్లెట్స్ ఈనెల 10వ తేదీన ఉమ్మడి ఖమ్మ జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించే 9వ 9వ సబ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఉపాధ్యక్షుడు కపిల్ మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎంతో మంది క్రీడాకారులను ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. ప్రతిభ ఉన్న అథ్లెట్స్ ఏ స్కూల్‌లో ఉన్నా అసోసియేషన్ తరపున ప్రోత్సహిస్తామన్నారు.

దరఖాస్తుల సవరణకు సర్వే బృందాలు

సుభాష్‌నగర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహాలక్ష్మి' పథకంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులలో తప్పిదాలు ఉంటే, వాటిని సవరించేందుకు వీలుగా ప్రత్యేక సర్వే బృందాలను నియమించినట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం తెలిపారు. ఈ బృందాలు నేటి నుంచి సర్వే చేపడతాయని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ సిలిండర్ రూ. 500 లకే అందించాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో ప్రజల నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అయితే ఈ దరఖాస్తులలో పలువురు సమగ్ర వివరాలను పేర్కొనలేదని గ్యాస్ ఏజెన్సీ పేరు, గ్యాస్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను దరఖాస్తులలో సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అలాంటి దరఖాస్తుదారుల వివరాలను సరి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని తెలిపారు. సర్వే బృందాలు దరఖాస్తుదారులను సంప్రదించి ఈ యాప్ సహాయంతో వివరాలను సరి చేస్తుందని సూచించారు. మండలాల పరిధిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ పట్టణాలలో మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారుల నేతృత్వంలో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించాలని కోరారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని, ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సూచించారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ కుంచాల విమల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు పలు సమస్యలపై చర్చించారు. జక్రాన్‌పల్లిలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని విన్నవించిన అధికారులెవరూ పట్టించుకోవడం లేదని సభ్యుడు గంగారెడ్డి తెలిపారు. ఏఈ సమావేశానికి రాకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఏఈ ఫోన్‌లో మాట్లాడుతూ.. సమస్యపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ తనుజారెడ్డి, ఎంపీడీవో బ్రహ్మానందం, ఎంపీటీసీలు పోతే రాజు, తలారి మరియా, గంగారెడ్డి, అనిత, అను, ఏవో దేవిక, ఎంఈవో శ్రీనివాస్, అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో బ్రహ్మానందం

హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ మెస్ బిల్లుల్లో అక్రమాలకు పాల్పడిన హాస్టల్స్ అధికారులపై వర్సిటీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బచ్చ బోయిన శివ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో హాస్టల్స్ అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు. శివ మాట్లాడుతూ.. వర్సిటీ హాస్టల్స్‌లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలినప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోకుండా వర్సిటీ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మెస్ బిల్లుల అక్రమాలపై వెంటనే విచారణ జరిపించి హాస్టల్స్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు సాయికృష్ణ, సురేష్, అమృత్, సాయి, సింహాద్రి, మోహన్, మహర్షి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

డిప్యూటీ సీఎంను కలిసిన ఉద్యోగులు



నిజామాబాద్‌రూరల్: మండలంలోని సారంగపూర్‌లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు 80 నెలలుగా జీతాలు రావడం లేదని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. కోకన్వీనర్ శ్రీనివాస్, ఉద్యోగులున్నారు.

హెచ్‌ఎంకు నోటీసులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని వెంగళరావునగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూమయ్యకు ఎంఈవో రామారావు మంగళవారం నోటీసులు జారీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న విద్య వలంటీర్ల వ్యవహారానికి సంబంధించి అనుమతులు, వారికి వేతనాలు ఎలా చెల్లిస్తున్నారని వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,300	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	59,350	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
జిర్కిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	30	50
పుదీనా	25	50	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ధీర (తెలుగు) 10.45, 7.20, గేమ్ ఆన్ (తెలుగు) 1.25, హ్యాపి ఎండింగ్ (తెలుగు) 4.30, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) 10.20
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	ఫైటర్ (హిందీ) -3డీ- 11.15, హనుమాన్ (హిందీ) -3.20, 6.40, 10.00,
స్క్రీన్-3	అగ్లీలీ (ఇంగ్లిష్) - 11.00, 7.45, గేమ్ ఆన్ (తెలుగు) 2.05, అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)-10.40
స్క్రీన్-4	కిస్మత్ (తెలుగు) 10.10, 7.15, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) - 1.00 హ్యాపి ఎండింగ్ (తెలుగు) - 4.05, ధీర (తెలుగు) - 10.05

దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం (తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)

సంక్షిప్తం

క్యాలెండర్ ఆవిష్కరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పేట క్యాలెండర్‌ను ఎంఈవో శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు జంగం అశోక్, సంకెపల్లి గంగాధర్, లక్ష్మీనరసింహరావు, గంగాధర్, సుందర్, రాజేందర్, రమేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈగ సంజీవ్‌రెడ్డికి సన్మానం



సుభాష్‌నగర్: ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఈగ సంజీవ్‌రెడ్డిని మంగళవారం పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ తన నివాసంలో సన్మానించారు. తాహెర్ మాట్లాడుతూ.. సంజీవ్‌రెడ్డి ముున్ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. సెపక్ తక్రా జిల్లా కార్యదర్శి గాదారి సంజీవ్‌రెడ్డి, సీనియర్ అథ్లెట్ మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.

'కాంప్లెక్స్ సమావేశం'

నిజామాబాద్‌అర్బన్: నగరంలో మంగళవారం కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. సమావేశానికి కోటగల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం వాసుదేవరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంప్లెక్స్‌లో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరగతి గదిలో బోధన చేయడంలో ఒకరి అనుభవాలు మరొకరు పంచుకోవడానికే కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎంలు రామచందర్ గైక్వాడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ మోటర్స్ రోడ్‌షో



నిజామాబాద్ సిటీ: నగరంలో మంగళవారం గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ రోడ్‌షో నిర్వహించారు. ఆర్మూర్ రోడ్డులోని రుద్ర మోటార్స్ డీలర్‌షిప్‌లో గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించేందుకు ఎలక్ట్రిక్ మోటార్స్, 2, 3 వీలర్ల తయారీదారులు రోడ్‌షో ఏర్పాటు చేశారు. సంస్థ సీఈవో హైదర్ ఖాన్ మాట్లాడుతూ.. భారతదేశం అంతటా 50 డీలర్‌షిప్‌లను స్థాపించినట్లు తెలిపారు, ప్రముఖ నగరాలలో రోడ్‌షో కొనసాగుతుందని తెలిపారు.